విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 23, జులై 2024

పారా క్రీడాకారులు పతకాలు సాధించడం జిల్లాకు గర్వకారణం

విశాలాంధ్ర-అనంతపురం: కర్నాటకలోని బెంగుళూరు వేదికగా కంఠీరవ స్టేడియంలో జులై 15 నుంచి 17 వరకు జరిగిన 13వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ , జూనియర్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్-2024లో అనంతపురం జిల్లాకు చెందిన పారా క్రీడాకారులు నాలుగు పథకాలను సాధించడం గర్వకారణమని కలెక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో 13వ జాతీయ జూనియర్, సబ్ జూనియర్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో 4 పతకాలు సాధించిన అనంతపురం పారా క్రీడాకారుల బృందం కలెక్టర్‌ను కలవగా, వారిని ఆయన అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ బెంగుళూరులో జరిగిన 13వ జాతీయ స్థాయి సబ్ జూనియర్,జూనియర్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్-2024లో అనంతపురం నుండి 10 మంది పారా క్రీడాకారులు పాల్గొనగా, మొత్తం 4 పథకాల (1 బంగారం, 1 వెండి, 2 కాంస్యం)ను సాధించడం అభినందనీయమన్నారు. పారా క్రీడాకారులు ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని, అనంతపురం పేరుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మారుమ్రోగేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ జి.రామకృష్ణా రెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డీఎస్డీవో షఫీ, ఎస్డీసి శిరీష, నగర ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డీఆర్డీఏ పిడి ఓబులమ్మ, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.నాగరాజు, కార్యదర్శి ఎన్.శ్రీనివాసులు, ఎస్ఏఏపి అథ్లెటిక్స్ కోచ్ మంజుల, క్రీడాకారులు పాల్గొన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పేరెంట్‌హుడ్ బియాండ్ బ్లడ్ అంటూ దత్తత - ఆప్యాయత అవసరం ఉన్న పిల్లలకు పరిష్కారం అనే పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించి, దత్తత - ఆప్యాయతపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

కలెక్టరేట్‌లో అనంత మమతా నిలయం ప్రారంభం

- వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టిన కలెక్టర్
- చంటిబిడ్డల తల్లుల కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక గది ఏర్పాటు

విశాలాంధ్ర-అనంతపురం : అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మరో వినూత్న ఆలోచన చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే పాలిచ్చే తల్లులకు, మహిళలకు, కలెక్టరేట్ లో పనిచేసే మహిళా ఉద్యోగులకు ఉపయోగపడేలా అనంతపురం కలెక్టరేట్లో ప్రత్యేకంగా ఒక గదిని ఏర్పాటు చేశారు. ఆ గదికి అనంత మమతా నిలయం అనే పేరు పెట్టారు. అందులో చిన్నారులు ఆడుకునేలా రకరకాల బొమ్మలను, ఆహ్లాదకరంగా ఉండేలా గోడలపై అందమైన చిత్రాలను చిత్రీకరించారు. ఇంతకుముందు ఎక్కడా లేని విధంగా అనంతపురం జిల్లా కలెక్టరేట్లో అనంత మమతా నిలయం ఏర్పాటు చేయడం గొప్ప విషయంగా నిలిచింది.సోమవారం అనంతపురం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన అనంత మమతా నిలయంను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం రోజు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే పాలిచ్చే తల్లులకు, మహిళలకు, కలెక్టరేట్ లో పనిచేసే మహిళా ఉద్యోగులకు అనంత మమతా నిలయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చిన్నారులకు సేద తీరేందుకు, మహిళలు విశ్రాంతి తీసుకునేందుకు అనంత మమతా నిలయం ఉపయోగంగా ఉంటుందన్నారు. అనంత మమతా నిలయం గురించి అందరికీ తెలిసేలా సూచిక బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. చిన్నారులు, మహిళలు సేద తీరేందుకు గదిని అందంగా తీర్చిదిద్దడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా హరిత అనంతగా

తీర్చిదిద్దడంలో భాగంగా అనంత మమతా నిలయం వద్ద జిల్లా కలెక్టర్, డిఆర్‌ఓ, ఐసిడిఎస్ పిడి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి అమ్మ పేరుతో ఒక మొక్క నాటి, వాటిని సంరక్షించడం కోసం దత్తత ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, శిశు గృహ మేనేజర్ దీప్తి, ఎస్డబ్ల్యూఐడిసి డిఈ రమణారెడ్డి, డివియాట్ కౌన్సిలర్ ఉమా, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కొండమ్మ, మధుమాలిని, సిడిపిఓలు లలిత, భారతి, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

చీనీ రైతులను ఆదుకోవాలి..

- మార్కెట్ యార్డ్‌లో ఈ-నాము యాక్షన్ రద్దు చేయాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం : ప్రభుత్వ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న ఈ-నామ్ ఆన్‌లైన్ సిస్టం ద్వారా దళారులు మార్కెట్ యార్డ్ ద్వారా బయటికి వెళ్తున్న రైతులు పండిస్తున్న ఉద్యాన , వ్యవసాయ సంబంధించిన పంటలను రైతుకు తమ పంట తీసుకోవడం వల్ల ఎంత రేటుకు వెళ్లిందో తెలియకపోవడంతో పండ్ల రైతులు నష్టపోతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పేర్కొన్నారు. చీనీ రైతులు సోమవారం జిల్లా మార్కెట్ యార్డ్ వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఆధ్వర్యంలో రైతులు రహదారి దిగ్బంధనం చేసి నిరసన తెలియజేశారు.అనంతరం మార్కెట్ యార్డ్ ఎంపిక శ్రేణి కార్యదర్శి విజయలక్ష్మికి ఈనామ్ సిస్టంలో రద్దు చేసి ఓపెన్ యాక్షన్ సిస్టం ద్వారా రైతులకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. జాఫర్ మాట్లాడుతూ జిల్లాలో చీని రైతులు ఈ నామ్ సిస్టం ద్వారా తమ పండ్లను దళారులు తీసుకొని అధిక ధరలతో ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్మడం తో తీవ్ర నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. ఈ నామ్ సిస్టం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తరుణంలో దీనిని అమలు చేయకూడదని రైతులు ఉద్యమాలు చేశారన్నారు. ఈ-నామ్ యాక్షన్ సిస్టం ద్వారా తమ పంట ఎంతకు పోతుందో తెలుసుకోవడానికి వీలుపడడం లేదన్నారు. రైతుల తమ పంటలను ఓపెన్ యాక్షన్ పద్ధతి ద్వారా అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయాన్ని మార్కెట్ యార్డ్ ఎంపిక శ్రేణి కార్యదర్శి విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశా మన్నారు. ఇందుకు ఆమె స్పందిస్తూ ఇది కేంద్ర ప్రభుత్వ పాలసీ అని జాయింట్ డైరెక్టర్ దృష్టికి తీసుకువెళ్తా మని చెప్పారన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా రైతు సంఘం నాయకులు రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్‌కుమార్, అధ్యక్షుడు ఆనంద్ జిల్లా నాయకులు శ్రీనివాస్, పెద్ద ఎత్తున చీనీ రైతులు పాల్గొన్నారు.

బిందు, తుంపర సేద్య పరికరాలు 90 శాతం సబ్సిడీతో అందించాలి

- ఏపి రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-శింగనమల: ఏపీ రైతు సంఘం (సీపీఐ అనుబంధ సమితి) ఆధ్వర్యంలో సోమవారం శింగనమల తాసిల్దార్‌కి రైతాంగ సమస్యలపైరైతు సంఘం నాయకులు వినతిపత్రం అందించారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,శింగనమల మండలం తో పాటు జిల్లా వ్యాప్తంగా రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ప్రతి సంవత్సరం పంటలు సాగు చేసి పెట్టుబడి అందక నష్టపోతున్నారని గత ప్రభుత్వంలో ఖరీఫ్, రబీలో కరువు మండలాలుగా ప్రకటించారు తప్ప ఎటువంటి సహాయ సహకారాలు రైతులకు అందించలేదని, వర్షాభావ పరిస్థితుల వల్ల వేరుశనగ పంట సాగు చేయాల్సి ఉన్న జిల్లాలో వర్షాలు పడకపోవడం వల్ల రైతులు వేరుశనగ విత్తనాలు సిద్ధం చేసుకుని వర్షం కోసం ఎదురు చూస్తున్నారని,కానీ వర్షం వస్తుందో రాదో నని అయోమయంలో ఉన్నారన్నారు, ప్రభుత్వం తక్షణమే ప్రత్యామ్నాయ విత్తనాలను రైతులకు ఉలవలు,అలసందలు,పెసర, కొర్ర, సద్ద, జొన్నతో పాటు అన్ని రకాల విత్తనాలను రైతులకు ఉచితంగా అందించాలని, ఎరువులు పురుగుమందులు 90 శాతం సబ్సిడీతో అందించి ఆదుకోవాలన్నారు,ఖరీఫ్ రబీ పంటల బీమా ను రైతులకు తక్షణమే ప్రకటించాలని ,బిందు తుంపర,సేద్య పరికరాలు గత వైసిపి ప్రభుత్వం సబ్సిడీలు తగ్గించి రైతులని ఇబ్బందులకు గురి చేయకుండా ఈ ప్రభుత్వమైనా గత ప్రభుత్వాలలో మాదిరి 10 ఎకరాలు ఉన్న రైతులకు 90 శాతం సబ్సిడీతో బిందు తుంపెర సేద్య పరికరాలు రైతులకు అందించాలని , ఎస్సీ ఎస్టీ రైతులకు ఉచితంగా అందించాలని , ప్రభుత్వం ప్రకటించిన విధంగా అన్నదాత సుఖీభవ పథకం కింద 20,000 రూపాయలు తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, జగనన్న భూరక్ష పథక కింద మంజూరు చేసిన పాస్ పుస్తకాలు రద్దు చేయాలని గతంలో ఉన్న 2020 అడంగల్ ప్రకారం రైతుల పాసుపుస్తకాలను పునరుద్దరించాలని , వ్యవసాయ పనులకు ఉపాధి పథకాన్ని అనుసంధానం చేయాలని , భూమిలేని నిరుపేదలకు భూమిని పంచి , ఉచిత బోర్ల పథకాన్ని 10 ఎకరాల వరకు పెంచి రైతులకు ఉచితంగా బోర్లు వెయ్యాలని డిమాండ్ చేశారు. బోరుబావులకు మీటర్లు బిగించరాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, చేనేత మండల కార్యదర్శి చేనేత మధు, రైతు సంఘం నాయకులు నారప్ప, రామసుబ్బారెడ్డి, కోనప్ప,నాగబయన్న, ఆచారి, నల్లప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

చెలరేగుతున్న ఇసుకాసురులు

- శింగనమల మండలంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా
- అధికారులు స్పందించేరా ?

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం శింగనమల మండలంలో అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. ఈ తతంగంమంతా అధికారులకు తెలిసినా తెలియనట్లు వ్యవహరిస్తున్నారా అన్న సందేహాలు నెలకొన్నాయి. సాక్షాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక రవాణా చేపడతామని చెబుతున్నా నాయకులు వినకుండా బేఖాతరు చేస్తున్నారు, శింగనమల మండలం పెరవలికి సమీపంలోని అడవిలో కంప చెట్ల మధ్యలో పగలంతా ఇసుకను డంపింగ్ చేసుకొని ట్రాక్టర్లు, టిప్పర్లతో, ప్రతిరోజు రాత్రి సమయాల్లో అక్రమంగా ఇసుక రవాణా కొనసాగించడం వెనక ఏదైనా బలమైన శక్తులు ఉన్నాయా? వ్యక్తులు ఉన్నారా? లేదా ఏదైనా బలమైన నాయకులు ఉన్నారా ? అనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ముఖ్యమంత్రి హెచ్చరికలు సైతం లెక్కచేయకుండా అక్రమ ఇసుక రవాణా చేయడం వెనక ఆంతర్యమేమిటో ! అక్రమ ఇసుక రవాణా వెనుకల నుండి నడిపిస్తున్న వారు ఎవరో తేల్చాలని పరిసర గ్రామస్తులు కోరుతున్నారు. ఇ ప్రభుత్వం అధికారంలోకివచ్చి నెలన్నరకే ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ఈ రకంగా అక్రమ ఇసుక రవాణా చేయడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నాయకులు అక్రమ ఇసుకను తరలిస్తూ జేబులు నింపుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి పొడుస్తూ ఇదేవిధంగా ఇలాంటి ఇసుకఅక్రమ రవాణా చేస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు చేస్తున్నారని, ప్రజలు గుసగుసలాడుతున్నారు, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

హెచ్చెల్సీకి నీటి విడుదల

ఆనందంలో అన్నదాతలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: తుంగభద్ర జలాశయం నుండి ఎగువ కాలువ (హెచ్చెల్సీ)కి సోమవారం జలాలను బోర్డు అధికారులు నీరు విడుదల చేశారు. తుంగభద్ర బోర్డు సెక్రెటరీ ఓ.ఆర్.కే రెడ్డి, ఎస్ఈ శ్రీకాంత్రెడ్డి, హెచ్చెల్సీ ఈఈ రవిచంద్ర డ్యాంలో స్విచ్ ఆన్ చేసి తుంగభద్ర ఎగువ కాలువ (హెచ్చెల్సీ)కి నీరు విడుదల చేశారు. ముందుగా బోర్డు అధికారులు డ్యాంపై పూజలు చేశారు. అనంతరం సాంప్రదాయంగా వాయనం వదిలారు. అనంతరం బోర్డు సెక్రెటరీ ఓ.ఆర్.కే రెడ్డి మాట్లాడుతూ తుంగభద్ర ఎగువ కాలువకు తొలిత 100 క్యూసెక్కుల నీరు వదిలి తరువాత ప్రతి రెండు గంటలొకసారి నీరు విడుదల పెంచుతామని తెలిపారు. కాలువలో 500 క్యూసెక్కుల నీరు వదులుతున్నట్లు తెలిపారు. ఆంధ్ర, కర్ణాటక కోటా రెండు కలిపి కాలువకు నీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. హెచ్చెల్సీకి ఆంధ్రా వాటా ప్రకారం 26.8 టీఎంసీల నీరు విడుదల చేయనున్నట్లు తెలిపారు. తుంగభద్ర జలాశయంకు ఈ ఏడాది నీరు అనుకున్న విధంగా ముందుగానే వచ్చాయన్నారు. ప్రస్తుతం డ్యాం పై భాగంలో వర్షాలు బాగా కురుస్తున్న నేపథ్యంలో ఇన్‌ఫ్లో గణనీయంగా డ్యాంలోకి వస్తుందని తెలిపారు. రైతులు పంటలు సాగు విషయంలో నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని చెప్పారు. 23వ తేదీ సాయంత్రం 6 గంటకల్లా ఆంధ్ర సరిహద్దు లోని 105 కిలోమీటర్లు తుంగభద్ర జలాలు చేరుతాయని అధికారులు తెలిపారు.

ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల బస్సులు తనిఖీ చేపట్టాలి

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: అనంతపురం జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బస్సులను తనిఖీలు చేపట్టాలని సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్డీఓకు ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణయ్య, కుళాయిస్వామి వినతిపత్రం అందజేశారు. సోమవారం వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బస్సులు పరిమితు లకు మించి ఒక బస్సులో 40 మంది ఉండాల్సి ఉంటే ఆ బస్సులో 50 నుంచి 70 మంది విద్యార్థుల వరకు ఎక్కించుకొని బస్సులో ప్రయాణింప చేస్తున్నారు.. పాతబడిన బస్సులు విద్యాసంస్థల యాజమాన్యాలు నడుపుతున్నప్పటికీ ఆర్టీవో అధికారులు ఏమాత్రం కూడా వాటిని తనిఖీ చేయ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చాలా విద్యాసంస్థలలో వయసు పైబడిన వారిని డ్రైవర్లగా ఏర్పాటు చేసుకున్నారు వయసు పైబడిన వారికి దూరం చూపు సరిగా కనపడకపోవడంతో చాలా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. అలాంటి వారిని తక్షణమే తొలగించాలని కోరారు. చాలా విద్యాసంస్థలకు బస్సు డ్రైవర్లు మద్యం సేవించి బస్సు డ్రైవింగ్ చేస్తున్నప్పటికీ విద్యాసంస్థలకు సం. ఏమాత్రం కూడా పట్టించుకోవడం లేదు వారికి కేవలం 5000 నుండి రూ.6 వేలు జీతం ఇచ్చి డ్రైవింగ్ కు ఏర్పాటు చేసుకుం టున్నారు.. అలాంటి వారివల్ల ప్రమాదం ఏమైనా జరిగితే కొన్ని వందల మంది విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని తెలిపారు.. విద్యా సంవత్సరం ప్రారంభం సమయంలో ప్రతి విద్యాసంస్థలకు సంబంధించిన బస్సులు ఆర్టీవో ఆఫీస్ కు ఎంక్వయిరీ కి వెళ్తే కనీసం అక్కడ పెయింట్ కొట్టుకొని స్టిక్కరింగ్ వేసుకుంటే అనుమతులు మంజూరు జారీ చేశారు. పాతబడిన బస్సుల సక్రమంగా పనిచేస్తున్నాయా బ్రేకులు పడుతున్నాయా లేదా ఇవి ఏవి కనీసం చెక్ చేయకుండా ముడుపులు ఇచ్చుకో అనుమతులు తీసుకో అన్నటువంటి దానిలో ఆర్టీవో అధికారులు వ్యవహరించారు.. ఇప్పటికైనా ఆర్టీవో అధికారులు కనీసం వారానికి ఒక్కసారైనా విద్యాసంస్థలకు సంబంధించిన బస్సులలో ఎంతమంది విద్యార్థులు ప్రయాణిస్తున్నారు అనేది ఎంక్వైరీ చేయాలని తెలిపారు.. మొన్నటి రోజున రాప్తాడు మండలం దగ్గర జరిగినటువంటి ఎస్ఆర్కె పాఠశాల బస్సు డ్రైవర్ మద్యం సేవించే చెట్టును ఢీకొనడంతో 57 మంది విద్యార్థులు బస్సులో ఉంటే ముగ్గురుకు గాయాల అవడం జరిగింది. ఇంతవరకు వాటిపైన ఏమాత్రం కూడా చర్యలు తీసుకోలేదు తక్షణమే ఎస్ఆర్కె పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు రాయుడు, నగర అధ్యక్షుడు మంజునాథ్ నాయకులు తారక్ పవన్ పాల్గొన్నారు.

కలెక్టరేట్లో వినతి పత్రాన్ని అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

పిటీషనర్ల సమస్యలను త్వరతిగతిన పరిష్కరిస్తాం

ఎస్పీ కె. వి. మురళీకృష్ణ

విశాలాంధ్ర-అనంతపురం: పిటీషనర్ల సమస్యలను చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్కారం చూపడమే మా లక్ష్యమని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సెల్ సిస్టం (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక) ద్వారా ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా కృషి చేస్తామన్నారు. స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు నిర్వహించిన " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు ప్రజల నుండీ 109 ఫిర్యాదులు వచ్చాయి. ఎస్పీ ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ వచ్చిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. కక్కలపల్లి కాలనీకి చెందిన ఓబులేసు అనే పిటీషనర్ రోడ్డు ప్రమాదానికి గురికావడం వల్ల నడవలేని స్థితిలో ఆటోలో తన సమస్యపై పిటీషన్ అందజేసేందుకు వచ్చాడు. ఇది గమనించిన జిల్లా ఎస్పీ కాన్ఫరెన్స్ హాలు బయట ఆటోలో ఉన్న అతని వద్దకే వెళ్లి ఫిర్యాదు స్వీకరించి తగు చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసులను ఆదేశించారు. మిగితా పిటీషనర్లతో కూడా ఎస్పీ ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్ లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-బొమ్మనహాల్:

బొమ్మనహాల్ మండలంలోని ఉద్దేహాల్ గ్రామంలో సోమవారం బొమ్మనహళ్లి హెల్త్ అసిస్టెంట్లు జైనాభి, గోవర్ధన్‌లు సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రస్తుత వాతావరణంలో మార్పుల వల్ల విష జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మలేరియా, టైఫాయిడ్, డెంగీ లాంటి జ్వరాలు ప్రబలి అవకాశం ఉందన్నారు. దోమలు వృద్ధి కాకుండా ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతగా ఉంచుకోవాలని మురికి నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.

ఉపాధి పనుల కల్పనతో పాటు బిల్లులు మంజూరు చేయాలి...

- ఎంపీడీవో సుబ్బరాజు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉపాధి హామీ పనులు కల్పించడం తో పాటు చేసిన పనులకు వెంటనే బిల్లులు మంజూరు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఉరవకొండ ఎంపీడీవో సుబ్బరాజు పేర్కొన్నారు. సోమవారం ఉరవకొండ ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో అన్ని గ్రామ సచివాలయాలలో పనిచేయుచున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్స్,ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్స్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో భాగంగా హౌసింగ్ కార్యక్రమంలో 90 రోజుల పని దినములు, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం,ఓడిఎఫ్ ప్లస్ సర్వే తదితర అంశాలపై చేయాల్సిన విధి విధానాలపై సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హౌసింగ్) హనుమప్ప, విస్తరణ అధికారి చంద్ర మౌళి, అసిస్టెంట్ ఇంజనీర్ (హౌసింగ్) ఉపాధి హామీ ఏపిఓ విమల పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం లత్తవరం, చిన్నముస్తూరు గ్రామ గ్రామాల్లో రైతులు సాగుచేసిన వేరుశనగ, కంది, కొర్ర తదితర పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి శుభకర్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో వర్షాలు రాకపోవడం వల్ల పంటలు సాగులో ఆలస్యమైందన్నారు. వేరుశనగ పంట సాధారణ విస్తీర్ణం 8590 ఎకరాలకు గాను కేవలం 2070 ఎకరాలు కంది 2372 ఎకరాలకు గాను 2104 ఎకరాలు ఆముదం 407 ఎకరాలకు గాను కేవలం 83 ఎకరాలు సాగినట్లు తెలిపారు. అంతేకాకుండా మొక్కజొన్న 140 ఎకరాలకు గాను కేవలం 40 ఎకరాలు సాగైందని వరి 381 ఎకరాలకు గానూ ఎకరం కూడా విత్తనం పడలేదని తెలిపారు , సరైన వర్షపాతం నమోదైతే పై విస్తీర్ణాలు పెరిగే అవకాశం ఉందని రైతులకు తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం వేరుశనగలో తీసుకోవాల్సిన సస్యరక్షణలను కింది విధంగా వివరించారు ప్రధానంగా

వేరుశనగరం లద్దె పురుగు గమనించడమైనదని దీనికి క్వినాల్ ఫాస్ 2 ఎమ్ ఎల్ లీటర్ నీటికి లేదా మోనోక్రోటోఫాస్ 1.6 ఎంఎల్ లీటర్ నీటికి పిచికారి చేసుకోవలసిందిగా వివరించారు. ఇదే మోతాదును ఆముదం లో లద్దె పురుగు నివారణకు కూడా వాడుకోవచ్చని రైతులకు సూచించారు. లద్దె పురుగు నివారణకు ఇంకొక పద్ధతి అయిన విషపు ఎరలను వాడవచ్చని దానికి ఎగరాకు 12 కిలోల తౌడు 750 ఎంఎల్ మోనోక్రోటోఫాస్ ను 10 లీటర్ల నీరు మరియు ఒక కిలో బెల్లం ను కలిపి ఉండలు మాదిరిగా చేసి ఫైరులో అక్కడక్కడా చెల్లితే లద్దె పురుగును దాదాపు 80 శాతం తగ్గించవచ్చని తెలిపారు. లద్దె పురుగు నివారణకు నోవల్యూరాన్ 1ఎంఎల్ లీటర్ నీటికి లేదా థయోడికార్బ్ 1జిఎం లీటర్ నీటికి పిచికారి చేసుకొని నివారించు కోవచ్చని తెలిపారు. ప్రధానంగా పంటలకు చీడపీడలు ఇతర పొలాల నుంచి రాకూడదంటే ప్రతి పంట చుట్టూ సజ్జ గాని జొన్న గాని నాలుగు వరుసలతో ఒత్తుగా విత్తుకుంటే దాదాపు తల్లి పురుగులను మన పంటల మీదకి ఇతర పొలాల నుంచి రాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. ఆర్ బి కే సిబ్బంది భీమేష్ గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

నీటి సమస్యను తీర్చిన చవ్వ గోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-యాడికి : మాట ఇచ్చాడంటే చాలు ఎలాంటి పని అయినా పూర్తి చేస్తాడు అనే నమ్మకాన్ని మరొకసారి నిరూపించాడు. మన చవ్వా గోపాల్ రెడ్డి. మండల కేంద్రంలోని లాలాల వీధిలో నిన్నటి రోజున పీర్ల చావిడి ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భం గా అక్కడ మహిళలు ఎదుర్కుంటున్న నీటి సమస్యను తెలుసుకొని వెంటనే అధికారులతో మాట్లాడి పైప్ లైన్ ను మరమ్మతు చేయించి 10 గంటల గడవక ముందే ఆ కాలనీకి నీటిని వదిలేటట్లు చేసి కాలనీ వాసుల నీటి సమస్యను పరిష్కరించారు. కాలనీవాసులు చవ్వ గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గండికోట లక్ష్మణ్, కోడూరు చంద్ర శేఖర్‌రెడ్డి, నీలకంఠరెడ్డి, మయకుంట్ల నారాయణ స్వామి, భాషా, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 23, జులై 2024

ఇంటి పట్టాల సాధన కోసం కదం తొక్కిన కామ్రేడ్స్

▶ వందలాది మందితో చలో కలెక్టరేట్

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలోని నిరుపేదల ఇంటి పట్టాల సాధన కోసం కామ్రేడ్స్ కదం తొక్కారు. గత మూడు నెలలుగా వికలాంగుల కాలనీ సమీపంలో సర్వే నెంబర్ 83-2లో నిరుపేదలకు ఇంటి పట్టాల కోసం సిపిఐ, ఏఐటీయూసి ఆధ్వర్యంలో అక్కడే గుడిసెలు వేసుకొని పిల్లా పాపలతో వంటా వార్పు చేసుకొంటూ నిరసనలు చేస్తున్న రెవిన్యూ అధికారులు న్యాయం చెయ్యలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలల పాటు నిరీక్షణ చేసి పట్టణం నుండి దాదాపు రెండు వందల మంది మహిళలు రెండు వాహనాల్లో చలో కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. ఇకనైనా నిరుపేదలను గుర్తించి రెండు సెంట్లు మంజూరు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి లియాకత్, సహాయ కార్యదర్శి ఆది, ఏఐటీయూసి నాయకులు మధు నాయక్, కార్మిక సంఘ నాయకులు గుడాలగొంది రమణ, అరుణ, మాధవి, బాషతో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

చిన్న పొదుపు-భవిష్యత్తుకు పెద్ద మలుపు

విశాలాంధ్ర-కదిరి: మహిళలు చిన్న చిన్న పొదుపు చేసి భవిష్యత్‌లో బంగారు బాటకు పునాదులు వేసుకోవాలని ఆర్థిక అక్షరాశ్యత కౌన్సిలర్ వీర మారుతి, వర్ద్ ఎన్జీవో యశోద పేర్కొన్నారు. సోమవారం వర్ద్ ఎన్జీవో ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో మహిళలకు (ఎల్ఈడిపి) ఉచిత శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి మహిళ ఖర్చులు తగించుకొని పొదుపు చేయాలని, పొదుపు భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పీఎం సురక్ష బీమా, అటల్ పెన్షన్ యోజన వినియోగించుకోవాలన్నారు. సైబర్ మోసాలపై మహిళలకు అవగహన కల్పిచారు.

ముస్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

▶ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా

▶ కమిషనర్‌కు వినతి

విశాలాంధ్ర-హిందూపురం : మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని సోమవారం ధర్నా నిర్వహించారు. మృతి చెందిన వర్కర్ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, పరిహారం చెల్లించాలని, 60 ఏళ్ల దాటి ఉద్యోగం నుండి తొలగించిన వారి కుటుంబంలో, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, కార్మికులపై పనిభారం పెరుగుతు న్నందున, కార్మికుల సంఖ్యను పెంచి వర్కర్లను నియమించాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. పీఎఫ్ సమస్యను పరిష్కరించి, పెండింగ్లో ఉన్న హెల్త్ అలవెన్స్ చెల్లించాలని, తదితర డిమాండ్ల వినతిపత్రం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డికి అందించారు. కమిషనర్ మాట్లాడుతూ, కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈకార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కోశాధికారి బాబు, పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి, పట్టణ అధ్యక్షులు జబీవుల్లా, సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, పట్టణ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ముత్యాలప్ప, కార్యదర్శి సురేష్, కోశాధికారి ఈరప్ప, ఉపాధ్యక్షులు వెంకటేష్, సిద్ధమ్మ, లక్ష్మీదేవి, లక్ష్మమ్మ, మూర్తి, పాల్గొన్నారు.

డీఈఓ కార్యాలయాన్ని మార్చాలని వినతి..

విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్త చెరువులోనే గాంధీనగర్ పాఠశాల ఆవరణలోని ఎంఆర్సీ భవనంలో డీఈఓ కార్యాలయం ఉన్నందున ఈ పాఠశాలలోని విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ కార్యాలయాన్ని మరొక చోటకు మార్చాలని మానవ హక్కుల సంఘం నాయకులు భాస్కర్ నాయుడు కోరారు. విద్యార్థులు చదువుకున్న టైములో వాహనాలు రాకపోకల శబ్దంతో చదువుకు ఆటంకం ఏర్పడుతోందని, సోమవారం పుట్టపర్తిలోనే కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఫిర్యాదుల దినోత్సవంలో కలెక్టర్ టిఎస్ చేతన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ పాఠశాలలో ఇలా అంతరాయం ఏర్పడుతున్నందున ఇక్కడ చేరే విద్యార్థుల సంఖ్య కూడా రోజురోజుకు తగ్గిపోతున్నదన్నారు. విద్యార్థుల చదువు, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ కార్యాలయాన్ని మరొక చోటకు తరలించాలని కోరారు.

ఇంటర్ విద్యార్థులకు నేటి నుంచి పాఠ్య పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, మోడల్ కాలేజ్, బాలుర బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 23వ తేదీన పట్టణంలోని కోట మున్సిపల్ స్కూల్లో పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు ఇవ్వనున్నట్లు ఎంఈఓ గోపాల్‌నాయక్ తెలిపారు. సోమ వారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటర్మీడియట్ ప్రభుత్వ విద్యార్థులకు కిట్టు రూపంలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ధర్మవరం రూరల్, టౌన్ లో ఉండే 101 ప్రభుత్వ ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఇప్పటికే పాఠ్యపుస్తకాలు ఇచ్చామన్నారు. ఇంటర్మీడియట్ చదువుతున్న 847 మందికి పుస్తకాలు నోట్లు పంపిణీ చేయడంతో ఆ పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు.

ముగిసిన గురు పౌర్ణమి మహోత్సవం

విశాలాంధ్ర- ధర్మవరం: పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు సాయి నగర్ లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం లో ఈనెల 21, 22వ తేదీలలో రెండు రోజులు పాటు షిరిడీ సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రెండవ రోజు సోమవారం ఏకాహం, అభిషేకం, లక్షకుశమార్చన, మధ్యాహ్న హారతి తదితర పూజా కార్యక్రమా లను అర్చకులు జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనగా సామూ హిక లక్ష కుసుమార్చిన, వేద పండితుల నడుమ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో షిరిడీ సేవా సమితి ప్రతినిధులు బంధనాథం సూర్య ప్రకాష్, రాంప్రసాద్, హేమంత్ కుమార్, జెసి.నాయుడు, సూర్యనారాయణ, రామలింగయ్య, వీర నారాయణ పాల్గొన్నారు.

ప్రారంభమైన శిక్ష సప్త కార్యక్రమం..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సంజయ్ నగర్‌లో గల బిఎస్సార్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం శిక్ష సప్తహ రోజువారి కార్యక్రమాన్ని ఎంఈఓలు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి ప్రారంభించారు. మొదటి రోజు స్థానిక వనరులతో బోధనా సామాగ్రి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనా సామగ్రి పరిశీలించి పాఠశాలలో స్థానిక వనరులతో ఆకర్షణీయమైన ప్రాజెక్టులను తయారు చేసినందుకు హెచ్ఎం ఉమాపతికు పుష్పగుచ్ఛాలు అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్ష సప్త హెరా కార్యక్రమాలలో ఈనెల 22 స్థానిక వనరులతో బోధనా సామాగ్రి ప్రదర్శన, 23న పునాది అభ్యాసన, సంఖ్యాశాస్త్రం నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమం,, 24న క్రీడా పోటీలు నిర్వహణ, 25న సాంస్కృతిక కార్యక్రమాలు, 26న సాంకేతిక నైపుణ్యాల దినోత్సవం వేడుకలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

ముస్సిపల్ పాఠశాల తనిఖీ..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 29వ వార్డులోని మున్సిపల్ పాఠశాలను మంత్రి సత్య కుమార్ యాదవ్ సిబ్బంది, ఎంఈఓ గోపాల్ నాయక్ కలిసి పరిశీలించారు. అనంతరం హెడ్మాస్టర్ ఉమాపతి ద్వారా మధ్యాహ్న భోజన పథక వివరాలను మెనూ అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం రుచి వివరాలను నేరుగా విద్యార్థినిల ద్వారా అడిగి తెలుసుకున్నారు. హెడ్మాస్టర్ మాట్లాడుతూ పాఠశాల సంఖ్యకు తగ్గట్టుగా పిల్లలు కూర్చొని తినడానికి డైనింగ్ హాల్, టాయిలెట్స్, పాఠశాల చుట్టూ పెద్ద కాంపౌండ్ కావాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి సిబ్బంది మాట్లాడుతూ మంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న తారక్ చేయూత ట్రస్ట్..

బాధితులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ట్రస్టు అధ్యక్షుడు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తారక్ చేయూత ట్రస్ట్ గత కొన్ని సంవత్సరాలుగా పలు రకాల సేవలు చేస్తూ,, ప్రజల వద్ద, అధికారుల వద్ద, దాతల వద్ద మంచి గుర్తింపు పొందారు. ఇందులో భాగంగానే పట్టణంలోని రామ్‌నగర్‌లో నివాసముంటున్న చేనేత కార్మికుడు కూతుర్లు నీలూరి నికిత, నీలూరి దక్షిత ప్రాణాలు కాపాడాలని తారక్ చేయుట ట్రస్ట్ వారిని ఆశ్రయించారు. ఈ సందర్భంగా తారక్ చైత ట్రస్ట్ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ నీలూరి మహేష్ లక్ష్మీదేవి దంపతులకు నిఖిత, దక్షిత అను కుమార్తెలు కలరని జ్వరము వచ్చి అధికంగా ఫిట్స్ రావడంతో, హాస్పిటలో చూపించారన్నారు. పరిస్థితి విషమం కావడంతో అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి జ్వరం అధికంగా ఉన్నందున మెదడులో రక్తం గూడు కట్టి కోమాలోకి వెళ్లిపోయారని తెలిపారు. తిరిగి బెంగళూరు హాస్పిటలుకు వెళ్లాలన్న సూచన మేరకు మమ్ములను ఆశ్రయించారని తెలిపారు. పిల్లల తండ్రి సిల్క్ హౌస్ లో గుమాస్తాగా పని చేస్తున్నాడని రెక్కాడితే డొక్కాడ నీ పరిస్థితి అని తెలిపారు. దీంతో తాము వారిని పరామర్శించడం జరిగిందని, సమాచారం అందుకున్న సంఘ రాఘవ వెనువెంటనే రూ.20వేల ఇచ్చారని, మరో రూ. 20 వేలు తారక్ చేయుట ట్రస్ట్ సభ్యులు కూడా వేసుకొని తల్లిదండ్రులకు అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆపరేషనుకు రూ.3 లక్షలు ఖర్చవుతుందని డాక్టర్లు తెలిపారు. దీంతో తల్లిదండ్రుల తెలిపిన మేరకు ఫోన్ పే నెంబర్ 8985799002 కు మానవత్వం గల దాతలు సహకరించాలని కోరారు.

సాగు పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు..

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రంలోని రైతు ఉత్పందారుల కార్యాలయంలో సోమవారం రైతు ఉత్పందారుల లీడర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వీర నరేష్, ఏపీ మాస్ సంస్థ డైరెక్టర్ రాజగోపాల్ ఆధ్వర్యంలో మంచి వ్యవసాయ పద్ధతుల గురించి, రైతులకు పంట సాగులో తీసుకోవాల్సిన మెలకుల గురించి, ఈ ఖరీఫ్ సాగు వాతావరణ పరిస్థితులు గురించి, ఎఫ్పి జి సంఘాల నిర్వహణ గురించి, వ్యవసాయ సంఘం సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే రైతులకు సంబంధించి సజ్జలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్పిజి సంఘం లీడర్లు. ఎఫ్.బి.ఓ సీసీ దేవరాజు అధ్యక్షులు రాఘవేంద్ర, వ్యవసాయ ఉత్పందాలు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ధర్మవరంలో క్రికెట్, కబడ్డీ టోర్నీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆర్డిటి స్పోర్ట్స్ గ్రౌండ్‌లో ఆర్డిటి ఆధ్వర్యంలో పాఠశాల క్రికెట్ కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం కావడం జరిగిందని కోచులు రాజశేఖర్, పృథ్వి తెలిపారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హరీష్ బాబు, నగేష్,జింక చంద్రశేఖర్, గిర్రాజు రాజు, గిర్రాజు జగదీష్ ,కోటం బాబు, కోటెం రవి, గూడూరు వెంకటేష్, గుడిబండ శ్యామ్, నిమ్మల మారుతి కుమార్, సుద్దాల అంజి పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు చక్కటి ఉత్సాహాన్ని కూడా ఇస్తాయని తెలిపారు. ఆర్డిటి వారు క్రికెట్, కబాడీ ఉచిత శిక్షణ ఇవ్వడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలుపుతూ ఆర్డిటి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మొదటి మ్యాచులో బాయ్స్ టౌన్ హై స్కూల్ తో జీవానంద స్కూల్ పోటీ పడగా బాయ్ స్టోన్ స్కూల్ 9 వికెట్లతో విజయం సాధించిందని, రెండవ మ్యాచులో కొత్తపేట మున్సిపల్ బాయ్స్ హై స్కూల్‌తో శాంతినగర్ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు తలపడగా కొత్తపేట మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు 10 వికెట్ల తేడాతో విజయం సాధించారని, మూడవ బ్యాచ్లో మోడల్ స్కూల్‌తో గుడ్లూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు తలపడగా మోడల్ స్కూల్ 26 రన్నులతో విజయం సాధించిందన్నారు. కోచులు మాట్లాడుతూ క్రికెట్ టు ఆర్డీటీ ఇస్తున్న ఈ ఉచిత శిక్షణ విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

అలరించిన మానస నృత్య ప్రదర్శన

విశాలాంధ్ర-ధర్మవరం: అనంతపురం జిల్లాలోని సాయిబాబా ఆలయంలో ధర్మవరం పట్టణానికి చెందిన మానస నృత్య కళా కేంద్రం గురువు మానస వారి శిష్య బృందం గురు పౌర్ణమి పండుగ సందర్భంగా ప్రదర్శన 20 మంది చిన్నారులచే నిర్వహించారు. ఈ నృత్య ప్రదర్శన కళాకారులను, ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుందని ఆలయ కమిటీ వారు తెలిపారు. అంతేకాకుండా అతి చిన్న వయసులో మానస ఇటువంటి నృత్య కలను ఎన్నుకోవడం నిజంగా అభినందించదగ్గ విషయమని వారు తెలిపారు. అనంతరం నృత్యం ప్రదర్శించిన వారందరినీ కూడా ఆలయ కమిటీ వారు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను పంపిణీ చేశారు. తదుపరి గురువు మానస ఆలయ కమిటీ వారికి కృతజ్ఞతలను తెలియజేశారు.

7న ప్రతిభా విద్యార్థులకు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని గాంధీ నగర్‌లో గల తొకటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో ఆగస్టు 7వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ధర్మవరం పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో చదివినటువంటి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 540 మార్కులు పైబడి సాధించిన వారికి తొకటవీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్లు కమిటీ వారు తెలిపారు. కావున ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులు మార్కు లిస్టు, క్యాస్ట్ సర్టిఫికెట్, ఆధారు కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ఆగస్టు 5వ తేదీలోపు తెలిపిన ఫోన్ నెంబర్లకు సమాచారాన్ని ఇవ్వవలసినదిగా కోరారు. సెల్ నెంబర్లు 9440565933 లేదా 9440844383 లేదా 9440664828కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని తొగట వీర క్షత్రియ కుల బాంధవులు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

48 గంటల్లో హత్య కేసు ఛేదింపు

▶ నలుగురు నిందితుల అరెస్ట్..కోర్టుకు తరలింపు

▶ ఆస్తి తగాదాలతోనే హత్య చేశామన్న నిందితులు

▶ ధర్మవరం ఇంచార్జ్ డీఎస్పీ బాజీ జాన్ సైదా

విశాలాంధ్ర ధర్మవరం: ధర్మవరం మండలం వెల్దుర్తి గ్రామంలోని ఆటో డ్రైవర్ తాడిమర్రి సూర్యనారాయణ హత్య కేసును రూరల్ పోలీసులు 48 గంటల్లో కేసును సాధించారు. ఈ సందర్భంగా ధర్మవరం ఇంచార్జ్ డీఎస్పీ (పెనుకొండ డిఎస్పి) బాజీ జాన్ సైదా ప్రెస్ మీట్‌లో పలు వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మృతుడు ధర్మారం మండలం వెల్దుర్తి గ్రామంలో అత్తగారింట్లో ఇల్లరికం ఉంటూ ఆటో డ్రైవర్ వృత్తి చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడని తెలిపారు. ఫిర్యాది తల్లి సాలమ్మకు ఇద్దరు కొడుకులు, కూతురు సంతానం. సుమారు 23 సంవత్సరాల కిందట కూతురు కృష్ణవేణిని తాడిమర్రికి చెందిన సూర్యనారాయణ (మృతుడు) కు వివాహం కాగా, మూడు సంవత్సరాల తర్వాత ఫిర్యాదురాలు తన భర్త సూర్యనారాయణ తల్లి సాలముతో పాటు కలిసి వెల్దుర్తి గ్రామములో కాపురం ఉంటున్నారని తెలిపారు. సాలమ్మ భర్త చనిపోగా మొత్తము ఆస్తి శాలమ్మ పేరుమీద మార్చబడినదిని, ఈ ఆస్తి గురించి చాలమ్మా చిన్న కొడుకు మల్లికార్జున కు కూతురు కృష్ణవేణి కుటుంబానికి మధ్య భూమి విషయములో తగాదాలు ఉండేవని తెలిపారు. తరచూ రెండు కుటుంబాలు గొడవ పడుతూ ఉండేవారని, సుమారు వారం రోజుల క్రితం మృతుడు సూర్యనారాయణ ఆస్తి గురించి మల్లికార్జునతో ఆస్తి జోలికి వస్తే, తనను చంపుతానని బెదిరించడం జరిగిందని తెలిపారు. అందుకు భయపడిన మల్లికార్జున ఆస్తి ఎలాగైనా దక్కించు కోవాలంటే తన బావ సూర్యనారాయణ ను (మృతుడు) చంపాలని నిర్ణయించుకొని పథకం వేశారు అని తెలిపారు. ఈ పథకం ప్రకారం మల్లికార్జున కొడుకు రాము, అల్లుడు రాజు, సమీప బంధువైన లక్ష్మీనారాయణతో కలిసి, ఈనెల 19వ తేదీ రాత్రి సుమారు 10 గంటలకు, వెల్దుర్తి క్రాస్ వద్ద కాపు కాచి, మృతుడైన సూర్యనారాయణ తన ఆటోలో అక్కడికి రాగా, అతనిని చంపాలనే ఉద్దేశంతో పై వారందరూ మాట్లాడుదా మని మృతుడిని మభ్యపెట్టి తన ఆటోతో పాటు ధర్మవరం మండలం సీసీ కొత్తకోట గ్రామ శివారులలో ధర్మవరం-కొత్తచెరువు బీటీ రోడ్డు నుండి రోడ్డుకి తూర్పు వైపున ఉడతరాల డీసీ పొలం వద్దకు తీసుకొని వెళ్లి, ఇనుప రాడ్డుతో ఆటోలో ఉన్న మృతుడు సూర్యనారాయణ మీద దాడి చేసి, కింద పడేసి కొట్టి, చనిపోయిన తర్వాత వారందరూ పారిపోవడం జరిగిందని తెలిపారు. ఇటీవలే జిల్లా ఎస్పీ రత్నం నేర స్థలాన్ని కూడా పరిశీలించడం జరిగిందని తెలిపారు. తదుపరి ఎస్పీ రత్నం ధర్మారం ఇన్చార్జ్ డిఎస్పి బాజీ జాన్ సైదా ఆధ్వర్యంలో రూరల్ సిఐ ఆరోహణరావు, రూరల్ ఎస్సై నరేంద్ర, తన సిబ్బందితో టీమును ఏర్పాటు చేసి ఈనెల 22వ తేదీ ఉదయం 11 గంటలకు ధర్మవరం మండలం పోతుల నాగేపల్లి క్రాస్, ధర్మవరం-పుట్టపర్తి రోడ్డు వద్ద నలుగురు ముద్దాయిలైన మల్లికార్జున-వెల్దుర్తి గ్రామం, రాము-వెల్దుర్తి గ్రామం, రాజు-గోరంట్ల గ్రామం, ప్రెసిడెంట్ ఆఫ్ అనంతపురం మున్నా నగర్, లక్ష్మీనారాయణ-చిన్నపరెడ్డి పల్లి గ్రామం చెన్నై కొత్తపల్లి మండలం అను ముద్దాయిలను (నలుగురు) అరెస్టు చేసి, వారి వద్ద నుండి మృతుడి సెల్ ఫోనును, హత్యకు ఉపయోగించిన రాడును, ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కేసును 48 గంటల్లో చేదించిన రూరల్ సీఐ ఆరోహణరావును, ఎస్సై నరేంద్రను, రూరల్ స్టేషన్ సిబ్బందిని ఇన్చార్జి డిఎస్పి అభినందించి, అవార్డు కొరకు ఎస్పీ గారికి తెలుపుతామని తెలిపారు.

టీడీపీ సీనియర్ నాయకుడు అకాల మృతి

సంతాపం వ్యక్తం చేసిన జడ్పీటీసీ ఉమేష్

విశాలాంధ్ర-అగళి : మండల పరిధిలోని నంధరాజనహల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిక్కన్న సోమవారం ఉదయం అకాల మరణం పొందారు. అతని ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని కోరుకుంటూ వారి కుటుంబానికి ధైర్యాన్నిచ్చి ఓదార్పు నివ్వాలని జడ్పీటీసీ ఉమేష్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఇరిగేపల్లి శ్రీనివాస్ దేవున్ని ప్రార్థించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిక్కన్న పార్టీలో చురుకుగా పని చేసేవారని అయన మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గత నెల పెంచిన పెన్షన్ పంపిణీ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసారని తెలిపారు.

ఉచిత డీఎస్సీ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-పెనుకొండ: వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, విజయవాడ వారి ఆదేశాల మేరకు వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాదికారత అధికారి, నిర్మల జ్యోతి, తెలియజేస్తూ పెనుకొండ నందు డి.యస్.సి. యస్.జి.టి , స్కూల్ అసిస్టెంట్ పరీక్షల కొరకు ఉచిత శిక్షణ ఇవ్వబడును. అభ్యర్థులు టెట్ పరీక్షలో అర్హత సాదించిన వారు మాత్రమే అర్హులని సత్య సాయి జిల్లాకు చెందిన బి.సి., యస్.సి., యస్.టి. కులాలకు చెందిన అభ్యర్థుల నుండి డి.ఎస్సీ, యస్.జి.టి, స్కూల్ అసిస్టెంట్ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరించబడును. మొత్తము 200 మందికి శిక్షణ ఇవ్వబడును. టెట్ పరీక్షల మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడును. ఈ శిక్షణకు జూలై 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. 60 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది, శిక్షణా కాలంలో 75% హాజరు ఉన్న వారికీ స్టైఫండ్ మరియు స్టడీ మెటీరియల్ అందజేయబడుతుంది.పరీక్షలో అర్హత సాదించిన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు టెట్ మార్కుల జాబితా, టి.సి, డిగ్రీ మార్కు లిస్టు, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రం తల్లిదండ్రుల వార్షిక ఆదాయము రూ.2,00,000/- లోపు మాత్రమే , రేషన్ కార్డు, ఆదాయ దృవీకరణ పత్రం లేనివారికి మాత్రమేఆధార్, బ్యాంక్ పాస్ బుక్ మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి సహాయ సంక్షేమ అధికారి, పెనుకొండ పోలీస్‌స్టేషన్ ప్రక్కనా, హిందుపురం రోడ్, బిటి ఆర్ కాలనీ, వారి కార్యాలయము నందు మీ దరఖాస్తులు అందజేయవలెను.మరిన్ని వివరాలకు నేరుగా సహాయ సంక్షేమ అధికారి, పెనుకొండ వారి కార్యాలయములో గానీ, ఫోన్ నెంబరు 8500841011 / 9346560329, 6303388175 నందు సంప్రదించగలరన వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాదికారత అధికారి, గంగాధర్ శ్రీ సత్య సాయి జిల్లా వారు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరు యువకుల దుర్మరణం..

విశాలాంధ్ర పెనుకొండ.. మండల పరిధిలోని మునిమడుగు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు సొంత పనిపై ద్విచక్రవాహనంలో గుట్టురు గ్రామానికి వచ్చి తిరిగి వెళ్తుండగా అదుపుతప్పి కిందపడి ఇద్దరూ మృతి చెందారు గ్రామానికి చెందిన పెద్దన్న కుమారుడు నరేంద్ర(18), అశోక్ (18) తీవ్రంగా గాయాలపాలై అక్కడికక్కడే అశోక్ చనిపోగా నరేంద్ర పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సకు రాగా చికిత్స పొందుతూ మరణించారు. వారి కుటుంబ సభ్యుల రోదనలు చూపరులను కలచివేశాయి. ఈ సంఘటనపై కియా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రంగడు పోలీస్ సిబ్బంది కేసు నమోదు చేసుకొని వారి మృతదేహాలను పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు,మంగళవారం 23, జూలై 2024

ప్రజా సమస్యల పరిష్కార వేదికను మరింత బలోపేతం చేయాలి

సమస్యలను పద్ధతిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి- జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఎస్డీసి శిరీష, నగర ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డీఆర్డీఏ పిడి ఓబులమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 534 అర్జీలను స్వీకరించడం జరిగింది. అక్కడికక్కడే జిల్లా అధికారులతో మాట్లాడి అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. ఇందులో వచ్చిన సమస్యలను పద్ధతిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. శాఖల వారీగా వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఏ స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలను ఆ స్థాయిలోనే పరిష్కరించాలని, జిల్లా కేంద్రం వరకు అర్జీదారులు రావాల్సిన అవసరం లేకుండా అధికారులు అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. ఇంతకుముందు వారంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 380 అర్జీలు రాగా, అందులో 163 అర్జీలు రెవెన్యూ సమస్యలపై వచ్చాయని, వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రూరల్ డెవలప్మెంట్ కింద 48 అర్జీలు పెన్షన్ల కోసం వచ్చాయని, ఎస్ఓపి ప్రకారం ఎంపీడీవోలకు దరఖాస్తు చేసుకుంటే అక్కడే అర్జీలకు పరిష్కారం అందించాలన్నారు. పోలీస్ శాఖ నుంచి 13 అర్జీలు రావడం జరిగిందని, ఆయా శాఖల పరిధిలో అధికారులు పనులు పక్కాగా చేయాలని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీలు తగ్గేలా చూడాలన్నారు. జిల్లాలోని నార్పల, బుక్కరాయసముద్రం, అనంతపురం అర్బన్, రూరల్, కళ్యాణదుర్గం, బెలుగుప్ప మండలాల నుంచి ఎక్కువ అర్జీలు వస్తున్నాయని, సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు అధికారులు అంతా దృష్టి పెట్టి పని చేయాలన్నారు. అర్జీలు ఎలాంటి పెండింగ్ ఉంచడానికి వీలులేదని, పెండింగ్ ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ లను పరిష్కరించాలన్నారు. 24, 48 గంటల్లో గడువు ముగిసే అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా చూడాలన్నారు. సంబంధిత తహసిల్దార్లు, ఆర్డీవోలు, డిఆర్ఓ భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ గా బదిలీ కావడం జరిగిందని, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ గా డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి ఉంటారన్నారు. జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి రాజంపేట సబ్ కలెక్టర్ గా బదిలీ కావడం జరిగిందని, డిపిఓ ప్రభాకర్ రావు ఇన్చార్జి జెడ్పి సీఈవోగా ఉంటారని తెలిపారు. అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్ మదనపల్లి సబ్ కలెక్టర్ గా బదిలీ కావడం జరిగిందని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆర్డి పీవీఎస్ఎన్ మూర్తి ఇన్చార్జి నగరపాలక సంస్థ కమిషనర్ గా ఉంటారని, జిల్లాలో ముగ్గురు ఐఏఎస్ అధికారులు బాగా పని చేశారన్నారు. విద్యాశాఖ పరిధిలో 1,037 పాఠశాలల్లో 10,557 విద్యార్థులు ఉండగా, ఈనెల 20వ తేదీన 169 మంది పాఠశాలకు హాజరు కాలేదని, విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా అధికారులు నిత్యం మానిటర్ చేయాలన్నారు. ప్రతిరోజు ఎంత మంది హాజరయ్యారు అనే అటెండెన్స్ వివరాల రిపోర్టు అందించాలన్నారు. గురుకుల, కేజీబీవీ, ఇతర పాఠశాలల్లో సీట్లు పొందిన విద్యార్థులు అందరూ పాఠశాలల్లో చేరేలా చూడాలన్నారు. విద్యాశాఖలో అధికారులు క్రమశిక్షణతో పని చేయాలన్నారు. పీఎం విశ్వకర్మ యోజన కింద రీవెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలన చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు డైలీ రిపోర్టింగ్ ప్రక్రియకు సంబంధించి రిపోర్టులను రోజు అందించాలన్నారు. జిల్లాలో 34 ఏఎంసీయులు ఇంకా పనిచేయడం లేదని, అవి పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డిసి శిరీష, డీపీఓ ప్రభాకర్ రావు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజారావు, సిపిఓ అశోక్ కుమార్, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, ఎస్డీసి కరుణకుమారి, సివిల్ సప్లయి డిఎం రమేష్ రెడ్డి, డీఆర్డీఏ పిడి ఓబులమ్మ, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డైరీ డిడి ప్రభాకర్ రెడ్డి, ఆర్అండ్బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, డిటిసి వీర్రాజు, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, పిఆర్ ఎస్ఈ ప్రసాద్, మార్కెటింగ్ ఏడీ చౌదరి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డయేరియా పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ: స్టాప్ డయేరియా కార్యక్రమం పై సోమవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ నాగారంగయ్య,హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ రాకెట్ల లో ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల లో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థుల కు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి చేతుల శుభ్రత గురించి అవగాహన కల్పించారు. చేతులు శుభ్రం చేసుకొనే విధానం గురించి వివరించారు. ప్రతి వారం గోర్లు కత్తిరించుకోవాలిని గోర్లు కొరకరాదని గోర్లు కొరకడం వలన మట్టి మరియు సూక్ష్మక్రిములు శరీరంలో ప్రవేశించి వాంతులు విరేచనాలు అవుతాయని వివరించారు. కాలికి చెప్పులు ధరించాలని, ఆరుబయట మల విసర్జన చేయరాదని సూచించారు. విరేచనాలు అవుతున్న సందర్భంగా ఓ ఆర్ఎస్ ద్రావణం ఎలా వాడాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ రాజు ఏఎన్ఎం పద్మావతి టీచర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ హైస్కూల్లో శిక్షా సప్తాహ ప్రారంభం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: జాతీయ విద్యావిధానం 4వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఎంఈఓ మల్లికార్జున, ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ లు శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల 28వ తేదీ వరకు అన్ని పాఠశాలల్లో శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యాభివృద్ధి చేయడమే ఆశయంగా కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసిందని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించినట్లు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులను భాగస్వాములు కావాలని అన్నారు.

తలనీలాలు, కొబ్బరి చిప్పలు వేలాలు వాయిదా

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలోని పెన్నాహోబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు సోమవారం ఆదాయ వనరులకు సంబంధించిన నిర్వహించిన వేలంపాటల్లో తలనీలాలు పోగుచేసుకోను హక్కు కు 18మంది డిపాజిట్ కట్టగా రూ.16 లక్షల వద్ద పాట ఆగింది. టెంకాయలు అమ్ముకొను హక్కు కు 26 మంది డిపాజిట్కట్టగా రూ.23.65 లక్షలకు రంగనాయకులు అనే వ్యక్తి పాట దక్కించుకున్నారు. కొబ్బరి చిప్పలు సేకరించుకొను హక్కుకు 11 మంది డిపాజిట్ కట్టగా రూ.4.60 లక్షల వేలంపాట ఆగిపోయిందని గతంలో కంటే ఈఏడాది తలనీలాలు పోగు చేసుకోను హక్కు, కొబ్బరిచిప్పలు సేకరించుకొని హక్కులకు సరైన పాటరానందున వేలం పాట నిలుపుదల చేసి వాయిదా వేయడం జరిగిందని ఆలయ ఈవో కె విజయకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి ఉరవకొండ డివిజన్ ఇన్స్పెక్టర్ కె. రాణి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి సోహన్వికకి గోల్డ్ మెడల్

విశాలాంధ్ర-తలుపుల: మండల పరిధిలోని వేపమాను పేట గ్రామానికి చెందిన గంజి వారి పల్లి గ్రామానికి చెందిన గుణ శేఖర్ రెడ్డి కుమార్తె సోహన్విక బంగారు పతకంలో మెరిశారు. బెంగళూరులో ఆదివారం నిర్వహించిన సౌత్ జోన్ తెక్వాడ్ విభాగం లో ఈ పథకాన్ని సాధించింది. విద్యార్థి చిన్నప్పటినుండి క్రీడలలో పై ఆసక్తి కనబరుస్తున్నట్టు తెలిపారు. విద్యార్థికి బంగారు పతకం సాధించడంతో విద్యార్థిని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు మండల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తలుపుల మనలానికి మన రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని కోరుకుంటున్నారు. తలుపుల ప్రజలు మండల వ్యాప్తంగా అభినందనలు తెలియజేశారు.

తహసీల్దారుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు తాహసిల్దార్ కళావతి ఎన్నికల బదిలీ లో భాగంగా చిత్తూరు జిల్లా నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. తిరిగి ఎన్నికలు ముగిసినందున వారే సొంత జిల్లాలకు ప్రభుత్వము బదిలీ చేయడంతో ఆమె వెళ్తున్నందున రెవిన్యూ సిబ్బంది ఆమెను పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విధులు అంకితభావంతో నిర్వహించారని, ప్రభుత్వం సొంత జిల్లాలకు బదిలీ చేయడంతో ఆమె వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ స్వాతి, వీఆర్వోలు చెన్నయ్య, కాటమయ్య, వేణు, నారాయణప్ప, సచివాలయ సిబ్బంది మరియు వీఆర్ఏలు పాల్గొన్నారు

అగాపే ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో సోమవారం తాడిపత్రిలో నివాసం ఉంటున్న దినేష్ అగాపే ఆశ్రమాన్ని తన వంతుగా అన్నదానం ఏర్పాటు చేయాలని ఆశతో ఆశ్రమంలోని వారికందరికీ అమ్మ దానం చేశారు. ఈ కార్యక్రమంలో రామన్న, మోషే ప్రశాంత్ ,పౌలు, ప్రతాప్, శ్రీదేవి, సుజాత బంధుమిత్రులు పాల్గొన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ నిర్వాహకుడు బత్తుల ప్రసాద్ , ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

బొమ్మనహాల్ హైస్కూల్లో శిక్షా సప్తాహ ప్రారంభం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: జాతీయ విద్యావిధానం 4వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఎంఈఓ మల్లికార్జున, ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ లు శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల 28వ తేదీ వరకు అన్ని పాఠశాలల్లో శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యాభివృద్ధి చేయడమే ఆశయంగా కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసిందని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించినట్లు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులను భాగస్వాములు కావాలని అన్నారు.

మందలపల్లి డిజిటల్ అసిస్టెంట్ ఇష్టారాజ్యం

11 గంటలైనా సచివాలయానికి రానీ ఉద్యోగినీ

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గ్రామస్తుల ఫిర్యాదు

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని మందలపల్లి గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ విధులకు ఆలస్యంగా వస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్ ఆధ్వర్యంలో మందలపల్లి ఖాజాపురం గ్రామస్తులు సోమవారం మండలం పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ప్రతిరోజు 11 గంటలకు పైనే కార్యాలయానికి వస్తోందని దీంతో ఆమె కోసం ప్రజలు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని, ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని వెంటనే సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చలపతి, మారుతి, నాగేంద్ర, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీని కలిసిన జిఎం.శేఖర్

విశాలాంధ్ర-గోరంట్ల: పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయం నందు శ్రీ సత్య సాయి జిల్లా ఎస్.పి గా నూతనంగా భాద్యతలు చేపట్టిన వి.రత్నని జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం.శేఖర్ మర్యాదపూర్వకంగా కలిసారు. అలాగే శాలువాతో సత్కరించి మన జాతీయ చిహ్నం జ్ఞాపికను అందించారు. నియోజకవర్గ నాయకులు బొట్టు శీనతో పాటు బోయ లక్ష్మీనారాయణ, కేశప్ప తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం ప్రభుత్వ వైద్యశాలలో కణితిని తొలగించిన వైద్యులు

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం ప్రభుత్వ వైద్యశాల నందు, హిందూపురం మున్సిపల్ పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలోని బి. కల్పనకు హిందూపురం ప్రభుత్వ వైద్యులు తన కడుపులో కణితి ఉన్నదని గమనించిన బాబా బుడేన్, లక్ష్మీ నాయక్, మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ రోహిత్ కుమార్ ఆధ్వర్యంలో ఆపరేషన్ చేసి, 3 కిలోల కనితిని సోమవారం తొలగించారు. స్టాఫ్ నర్సులు సునీత రాణి, సుమలతతో పాటు ఎంఎన్ఓ. నాగరాజు ఆపరేషన్ సమయంలో సహకరించారు. ఆపరేషన్ చేసుకున్న మహిళ ప్రస్తుతం ఆరోగ్యంగా ఉందని వైద్యులు తెలిపారు.

ఉపాధి హామీ పథకంలో కూలీల శాతం పెంచాలి

టెక్నికల్ అసిస్టెంట్ తిరుమల గౌడ్

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కరికెర గ్రామపంచాయతీలో గల దాసరపల్లి గ్రామం లో సోమవారం ఉపాధి కూలీలతో స్థానిక సర్పంచ్ తనయుడు శివన్న, టెక్నికల్ అసిస్టెంట్ తిరుమల గౌడ్ సమేకమై జాతీయ గ్రామీణ ఉపాధి మీ పథకం కూలీల శాతం పెంచాలని, నూతనంగా ఎన్నికైన ఫీల్డ్ అసిస్టెంట్ రజనీకాంత్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించి ఉపాధి పనులను ప్రారంభించారు. అలాగే హార్టికల్చర్ అవసరమైన పండ్లతోటల పెంపకానికి ఉపాధి హామీ పథకంలో దరఖాస్తు చేసుకోవాలని, అలాగే గ్రామాలలో ఉపాధి కూలీల శాతం పెంచాలని కోరారు.

మానవతను చాటుకున్న తారక్ చేయుత ట్రస్ట్..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తారక్ చేయూత ట్రస్ట్ కొన్నేళ్లుగా పలు రకాల సేవలు చేస్తూ,, ప్రజల వద్ద, అధికారుల వద్ద, దాతల వద్ద మంచి గుర్తింపు పొందారు. ఇందులో భాగంగానే పట్టణంలోని రామ్ నగర్లో నివాసముంటున్న చేనేత కార్మికుడు యొక్క కూతుర్లు నీలూరి నికిత, దక్షిత ప్రాణాలు కాపాడాలని తారక్ చేయుట ట్రస్ట్ వారిని ఆశ్రయించారు. ఈసందర్భంగా తారక్ చైత ట్రస్ట్ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ నీలూరి మహేష్ లక్ష్మీదేవి దంపతులకు నిఖిత, దక్షిత అను కుమార్తెలు కలరని జ్వరము వచ్చి అధికంగా ఫిట్స్ రావడంతో, హాస్పిటల్కు చూపించడం జరిగిందన్నారు. పరిస్థితి విషమం కావడంతో అనంత ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి జ్వరం అధికంగా ఉన్నందున మెదడులో రక్తము గూడు కట్టి కోమాలోకి వెళ్లిపోయారని తెలిపారు. తిరిగి బెంగళూరు హాస్పిటల్కు వెళ్లాలన్న సూచన మేరకు మమ్ములను ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. పిల్లల యొక్క తండ్రి సిల్క్ హౌస్ లో గుమాస్తాగా పని చేస్తున్నాడని రెక్కాడితే డొక్కాడనీ పరిస్థితని తెలిపారు. దీంతో తాము వారిని పరామర్శించడం జరిగిందని, సమాచారం అందుకున్న సంఘ రాఘవ వెనివెంటనే 20వేలు ఇవ్వడం జరిగిందని, మరో రూ.20 వేలను తారక్ చేయుట ట్రస్ట్ సభ్యులు కూడా వేసుకొని తల్లిదండ్రులకు అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆపరేషన్కు మూడు లక్షల రూపాయలు ఖర్చవుతుందని డాక్టర్లు తెలిపారు. దీంతో తల్లిదండ్రుల తెలిపిన మేరకు ఫోన్ పే నెంబర్ 89857 99002 కు ఆసక్తి గల దాతలు సహకరించాలని తెలిపారు.

సమస్యల సుడిగుండంలో నార్పల ఎస్సీ వసతి గృహం

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహం విద్యా ర్థులతో వారి సమస్యలనుఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్య ప్రకాష్ అడిగి తెలుసు కున్నారు. అక్కడున్న సమస్యలపై స్పందించి మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణ కలిగి ఉండాల్సిన ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లో తాగడానికి నీరు లేని దుస్థితి. నార్పల మండల కేంద్రంలోని ఎస్సీ బాలురు వసతి గృహం లో చూడాల్సిన పరిస్థితి ఉంద న్నారు. తాగడానికి నీరు లేక ఉప్పునీరు తాగుతున్నరని ఆవే దన వ్యక్తం చేశారు. వాడుకోవడానికి ఏమాత్రం పనికిరాని బాత్రూంలు, నిద్రపోవాలన్నా కూడా సరిగ్గా పనిచేయని లేని ఫ్యాన్లు, దోమల బెడదతో విద్యార్థులు అల్లాడుతున్నారని, రూముల్లో పైకప్పు ఎప్పుడు విద్యార్థుల మీదపడిపోతుందోనని బిక్కు బిక్కు మంటూ భయపడాల్సిన పరిస్థితి దాపురిం చిందని, వర్షం పడితే కారి రూములన్ని తడిసిపోయి పడుకో లేని దుస్థితి దాపురించిందన్నారు. అల్పాహారం సక్రమంగా ఇవ్వలేదని, ఎస్సీ హాస్టల్లో సమస్యలు తిష్ట వేసిన హాస్టల్ వా ర్డెన్ ఏమాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారులు, హాస్టల్లోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలనిలేకపోతే విద్యార్థులందరినీ కలుపుకొని సమస్యల వట్ల ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు గంగాధర్, సాయి,టోనీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.